# లోకం పోకడ

## కె. గురుమూర్తి

మధు అంటే రావుకు ప్రాణం రావును చూడకుండా మధు వుండలేక పోయేవాడు చదువుకునేప్పుడు ఇద్దరూ క్లాసుమేట్లు ఇప్పుడు వొక ఆఫీసులో నే పని కూడా చేస్తున్నారు ఆదివారం వొచ్చిందంటే మధు వచ్చి భైరాయించేవాడు రావు తల్లి మహాలక్ష్మమ్మగారికి కూడా మధు అంటే మంచి అభిమానం వుండేది కాని ఆదివారం రాగానే ఇంచుమించు ఆ స్నేహితుడే ఆక్రమించుకోవడం శశికి అదోలా వుండేది

శశి తగుమాత్రం చదువుకున్న పిల్ల పద్దెనిమిదో యేట పెళ్లి అయింది భర్త బి ఎ ప్యాసై ఎదో వుద్యోగం చేస్తున్నాడు చిన్నవాడే ఇంకా పైకిపోగల అవకాశం వుంది పెళ్లికి ముందు శశి ఎన్నో కలలు కన్నది ఎదైనా పెద్దవాళ్లు చూసి చేసిన సంబంధమే వారి ఆశస్సులు అందుకుని అత్తింటికి వచ్చింది

తెరవెనుక గాజుల గలగల రావు లేచివెళ్లి శశిచేతిలోంచి రెండు కప్పులు అందుకుని తెర తోసుకుని వచ్చాడు కాపి సేవించి ఇక వెళ్తా బ్రో బ్రదర్ అని లేచాడు మధు

మళ్లి ఎప్పుడు ' అని అడిగాడు రావు

మళ్లి ఆదివారమే' గుడ్‌బై' అని నిష్క్రమించాడు మధు

మధు వెళ్లగానే మళ్లి తెరవెనక గాజుల ధ్వని వినిపించింది

బామవేషం బయటికి రా వచ్చు అన్నాడు రావు శశి చిరునవ్వుతో రావు వున్నగదిలోకి వచ్చింది

శశీ' నాకు యీ ఘోషా యేమి నచ్చలేదు నా స్నేహితుడి ఎదుటికి వచ్చి ఆ కాపి అందిస్తే ఎం పోయింది? అన్నాడు రావు

మీరు ఇమ్మంటే అలాగే యిస్తాను అంది శశి ఇంతలో అమ్మ శశ అని పిలిచింది వొస్తున్నా అని వెళ్లిపోయింది శశి

## 2

మహాలక్ష్మమ్మగారు మంచి మనిషి అత్తగార్నిగదా అని కోడల్ని రాచి రంపాన పెట్టేదికాదు కాపరానికి వచ్చి సంవత్సరం దాటినా శశి చిన్నపిల్ల అప్పుడే ఎం చేసుకుంటుంద ని తానే యింటి పనులన్నీ చక్కపెట్టుకునేది అమ్మ తత్వమే వేరు అమ్మా' అని పిలిస్తే చాలు తన ఎల్లలే అనుకునేది చిన్నప్పట్నుంచి అబ్బాయితో కూడా చదువుకున్న మధుని రెండో కొడుకులా చూచుకునేది ఆమె కోసమైనా ఆదివారం రాగానే మధు హాజరు

ఇక ప్రతి ఆదివారం శశికి తెరచాటులేదు కాపి స్వయంగా తెచ్చి యిచ్చేది ఇద్దరు స్నేహితులకి దాంతో కొత్త కూడా తీరిపోయింది శశికి మధు దగ్గర రావు యింట్లో లేనప్పుడు మధు వచ్చినా ఖుద్దున మాట్లాడేది వుంటే వున్నారని లేకపోతే ఇంట్లో లేరనీ చెప్పేది రావు వొచ్చేదాకా మధు కూర్చున్నా శశి కొంచెం సేపు మాట్లాడుతూ కూర్చునేది ఇక మధు ఆమెకు వదిన వరస పెట్టేశాడు

మధుకి ఆ యింట్లో అతి స్వేచ్ఛ మహాలక్ష్మమ్మ గార్ని అమ్మా' అని పిలవడం అలవాటైపోయింది ఆ యింట్లో వున్న చనువు ఇంకెక్కడా లేదు మధుకి మధులేనప్పుడు అమ్మతో కూడా మాట్లాడుతూ కూర్చునేవాడు వంటింట్లో ఆమె ఎమన్నా చేస్తే మధుబాగం మధుకి వుంచిపెట్టేది కాని మధు కూడా వో యింటివాడు కాలేదన్న కించె మాత్రం వుండేది అమ్మకి ఇప్పుడే తొందరేమిటి' అనేవాడు మధు అది కాదు నాయనా' బెండకాయ ముదిరినా బ్రహ్మచారి ముదిరినా పనికి రారు అన్నది అమ్మ చూద్దాంలే అన్నాడు మధు రావు ఇంకా రాలేదని మధు వెళ్లిపోయాడు

## 3

మధు యిలా వెళ్లాడో లేదో రావు యింట్లో ప్రవేశించాడు మొహం అదోలా వుంది రాగానే శశిని పలకరించలేదు చరచరా వెళ్లి టవల్ తీసుకుని బాత్‌రూంలోకి వెళ్లిపోయాడు మందహాసంతో ఆహ్వానిస్తున్న శశి అలాగే నిలబడిపోయింది భర్త స్నానంచేసి వొచ్చే లోపల భోజనానికి అన్నీ సద్ధం చేసింది

అమ్మే వొడ్డిస్తుంది రోజూ అలాగే ఈ రోజు కూడా వొడ్డిస్తోంది రావు స్నానంచేసి వొచ్చి గబగబా రెండు మెతుకులు తిని వెళ్లిపోయాడు శశి అలాగే గుమ్మంపట్టుకు నుంచుంది ఆయనగారి ప్రవర్తన ఎవిటో అర్ధంకాలేదు గదిలోకి వెళ్లి పాన్‌కట్టి పళ్లెంలో పెట్టింది రావు ఎందుకో ఆ రోజు తాంబూల చర్వణానికి వుత్సాహం చూపలేదు వెళ్లి మాట్లాడకుండా పడుకున్నాడు శశి వంటింట్లోకి వెళ్లింది

ఎమిటే అలా వున్నాడు అబ్బాయి? అంది అత్తయ్య

ఎమో అలా వున్నారు అన్నది కోడలు

ఎమి అనుకోలేదు కద ఇద్దరూ?

నేనేమి అనలేదు

వాడేమన్నా అన్నాడా?

వారూ ఎమి అనలేదు

మరి?

ఎమో'

సరె భోంచెయ్యి నువ్వు

శశికూడా సయించనట్టే రెండు మెతుకులు తిని వెళ్లిపోయింది

## 4

రాత్రి యెలాగో గడిచింది రావు శశితో యేమన్నాడో వాళ్లిద్దరికి తప్ప మూడో ప్రాణికి తెలీదు శశి తన చీరెలు రవికలు కొన్ని లెదరు సూటుకేసులో సర్దుకుంది కిందికివెళ్లి స్నానం చేసి అత్తగారిచ్చిన కాపి తాగి మేడమీదికి వొచ్చేసింది టాయిలెట్టయి ప్రయాణానికి సిద్ధమయింది అత్తయ్యతో చెప్పి రావడానికి కిందికి వెళ్లింది

రావు కాపి అయిం తర్వాత అలాగే పేపరు తిప్పుతూ కూర్చున్నాడు పేపర్లో విశేషాలేవిటి అంటే ఇప్పుడు చెప్పలేడు ఏదో ఆలోచనతో సతమతమవుతున్నాడు ప్రయాణమంటే ఎందుకు అంటుందేమో శశి అనుకున్నాడు కాని ఆమె అలా అనలేదు అలాగే అంది ఎందుకు అనలేదు మీ వాళ్లింటికి అన్నాడు రావే ఇప్పుడెందుకు? అని కూడా అడగలేదు శశి సిద్ధమై కూర్చుంది రావు కేమి పాలుపోవడంలేదు అన్నాడే కాని శశిలేకుండా తనకి పొద్దు పోతుందా ఆ యింట్లో అంత త్వరగా ఆకోపం ఎందుకొచ్చిందో అతనికే తెలీదు ప్రయాణం ఆపుచేద్దామనుకున్నాడు మళ్లి - కాని ఒక నిర్ణయానికి వొచ్చిం తర్వాత మళ్లిదాన్ని ఆపుచేస్తే అభిమానం దెబ్బతింటుంది అది రావుకి యిష్టంలేదు తను ఆ యింటికి అధికారి తనమాట నెగ్గవలసిందే

శశి కిందికి వెళ్లి మా వాళ్లింటికి వెళ్తున్నా అంది అత్తయ్యతో

అత్తయ్య ఆశ్చర్యానికి అంతులేదు వున్నచోటే నిలబడిపోయింది ఇప్పుడెక్కడికి? అబ్బాయి వెళ్లమన్నాడా? అని అడిగింది వారే వెళ్లమన్నారు అంది శశి కారణమేమిటో శశిని మాత్రం అడగలేదు అత్తయ్య అమ్మ మేడమీదికి వెళ్లి అబ్బాయ్' అంది రావు గతుక్కుమన్నాడు అమ్మ యిప్పుడు వస్తుందనుకో లేదు కాని వొచ్చేసింది శశిని ఇప్పుడెందుకురా పుట్టింటికి పంపడం? వాళ్లేమనుకుంటారు? అంది లేదమ్మా అందర్ని చూడాలని వున్నదంటోంది వెళ్లనీ అన్నాడు రావు అమ్మ అబ్బాయిని యింకా తరచి అడిగినా సరైన జవాబు వచ్చేట్టు లేదు అమ్మ

మాట్లాడకుండా కిందికి వెళ్ళిపోయింది

రావు ట్యాక్సి తీసుకొచ్చి శశిని ఎక్కించాడు తనూ యెక్కాడు స్టేషనుకు చేరి టిక్కెట్టు కొన్నాడో లేదో రైలు ప్లాటుఫారం మీదికి వొచ్చేసింది శశిని లేడీస్ కంపార్టుమెంటులో కూర్చోపెట్టాడు మీరు ఎక్కడ కూర్చుంటారు? అంది శశి నేను రావడంలేదు నీవు ఫలానా రైల్లో వొస్తున్నావని మీనాన్నగారికి టెలిగ్రాం యిచ్చాను వొచ్చి దింపుకుంటారు నిన్ను అన్నాడు రావు శశి గుండెల్లో యేదో చెరువు కట్ట తెగినట్టయింది రెండు చుక్కలు కొలుకుల్లో మెరిశాయి సరే అని వూరుకుంది రైలు కదిలింది రావు ప్లాటుఫారంమీదే మిగిలిపోయాడు

★ ★ ★

రావు యింటికి తిరిగి వొచ్చినా మనస్సు శశితో నే రైలెక్కింది మాట్లాడకుండా మేడమీదికి వెళ్ళిపడుకున్నాడు అమ్మకు ఇదంతా యేదో అయోమయంగా వుంది పోయిన వాళ్ళుపోగా యీ నలుసు వొకడూ మిగిలాడు ఏమంటే వాడి మనస్సు కలుక్కుమంటుందో అన్న భయంతో ప్రవర్తించేది అమ్మ వొచ్చినప్పుడే వొడ్డించేది చెప్తేనే వినేది తనేమన్నా అడిగినా ఇచ్చిన సమాధానంతో నే సంతృప్తి చెందేది – భోజనం టైము కూడా మించిపోయింది వెళ్ళిఎలవాలని నిశ్చయించుకుంది వెళ్ళి మెల్లిగా అబ్బాయి వడ్డించనా? అంది ఉ అన్నాడు గబగబా వెళ్ళి వడ్డించి నిరీక్షిస్తోంది రావు లేచి వెళ్ళి రెండు మెతుకులు తింటూ తక్కింది ఇటూ అటూ తోసేస్తున్నాడు అమ్మ వడ్డిస్తోందే కాని అబ్బాయిని వెయ్యికళ్లతో కనిపెడ్తోంది చివరి అయిటం పెరుగులోకి వొచ్చాడు

అబ్బాయి నాతో చెప్పు నాయినా పెద్ద ముండను యింకా బతికే వున్నానుగా అంది అమ్మ అమ్మ అలా ఎప్పుడూ అనలేదు రావుకి కొంచెం కష్టంవేసింది అమ్మా ఎమిలేదు అనవసరంగా నువ్వెందుకు కష్టపడతావు అన్నాడు రావు మరి యెమిటిదంతా? నన్ను చంపుకున్నట్టే చెప్పవూ? అంది అమ్మ అమ్మను కష్టపెట్టడం రావుకి యిష్టంలేదు

ఏమి లేదమ్మా ఈ శశి అంత విచ్చల విడిగా వుండడం నాకు యెట్లాగో వుంటుంది అన్నాడు అమ్మకేమి అర్థంకాలేదు అబ్బాయి శశి విచ్చల విడిగా తిరగడమేమిటి! సంవత్సరంనుంచీ చూస్తున్నాను ఇల్లు కూడా దాటి యెరగదే

అందుకు యిల్లు దాటాలా?

మరి యింట్లో నేనున్నానుగా? దాని ప్రవర్తన్లో నాకేమి లోపం కనపళ్లేదు

నాకు కనపడింది మదు యెంతైనా పరాయివాడు

పరాయివాడి యెదుట అంత స్వేచ్ఛ పనికి రాదు

రావు భోజనం పూర్తిచేసి వెండి కంచంలో చేయి కడుక్కుని మేడమీదికి వెళ్ళిపోయాడు

అమ్మ లోలోపల నవ్వుకుంది శశి లోకంపోకడ తెలియని ఎల్ల అన్నమాట నిజమే కాని అంత ప్రవర్తన యెరగని పిల్లమాత్రం కాదు మదుకి తప్పు అంటగట్టటం ముత్యానికి మసి పూయడమే మదు స్వభావం అమ్మకు అంతుబట్టినట్టు రావుకి అవగాహన కాలేదు

మదు వొచ్చి కూడా చాలా రోజులైంది ఎప్పుడో వూడిపడతాడనుకుంటూనే వుంది అమ్మ ఆ రోజు ఆదివారం కూడాను అంతలోనే ప్రత్యక్షమయ్యాడు మదు అమ్మ వొక్కమారు చూసి వూరుకుంది మదుకి అదోలా అనిపించింది ఇవాళ అమ్మ ఆప్యాయంగా పలకరించకపోవటం వింతగా తోచింది మదుకి అమ్మా! వొంట్లో బాగాలేదా? అన్నాడు

బాగానే ఉంది కూర్చో నాయనా అన్నది అమ్మ పీట ముందుకు తోస్తూ మదు కూర్చున్నాడు అమ్మ మనసు ఎందుకో కష్టపడుతోందని గ్రహించాడు వడ్డిస్తావా అమ్మా? అన్నాడు అమ్మ కళ్లల్లో కన్నీరు గిర్రున తిరిగింది కళ్ళు తుడుచుకుని వొడ్డించింది మదు చూడ లేదనుకుంది గాని చూడనే చూశాడు

వొదిన మేడమీద ఉందా? అన్నాడు

లేదు పొద్దున బండికి పుట్టింటికి వెళ్ళింది అన్నది అమ్మ

వాడు కూడానా?

మేడ మీద వున్నాడు

ఒక్కర్తే వెళ్ళిందా?

అవును

మదుకి తలా తోకా అందలేదు అమ్మా! నువ్వేదో బాదపడుతున్నావ్ మనస్సులో నువు చెప్పకపోతే ముద్ద యెత్తను అన్నాడు మదు

ఎమిలేదు నాయనా ఇంత ఆప్యాయంగా అడిగి బొంచేసేవాడు దొరకడం నా అదృష్టం కదా అని సంతోషిస్తున్నాను అంది అమ్మ

నువు దాచి పెడుతున్నావు అయితే లేచిపోతా

అలాగే చెప్తా భోంచెయి

అమ్మను సంతోష పెట్టడానికే గాని ఆకలివేసి రాలేదు భోజనానికి మదు గబగబా రెండు మెతుకులు తిని అయింది ఇక చెప్పు అన్నాడు

ఎమిలేదు శశి ఎదో కాస్త స్వేచ్ఛగా తిరుగుతోందిట అబ్బాయికి ఎందుకో కోపం వచ్చినట్టుంది - అందరి మీద అంది అమ్మ


ఎవళ్ళింటో వాళ్ళు స్వేచ్ఛగా వుండడం తప్పా? వీడు క్రాకు ఒక్కొక్కప్పుడు ఇలాగే బిహేవు చేస్తాడు అందరి మీద అంటే నా మీద కూడానా? అన్నాడు మదు

అమ్మ మాట్లాడలేదు తన మీద కూడా కోపం వచ్చిందని గ్రహించడానికి ఎక్కువకాలం పట్టలేదు మదుకి ఇంట్లో వాళ్ల నుంచి తనను వెలి వేస్తున్నట్లు స్పష్టమయిపోయింది ఆ యింట్లో తాను అంత చనువు తీసుకోకూడదేమో అనిపించింది

అమ్మా! అంతా అర్థమయిపోయింది మేడమీద వున్నాడుగా చెప్పి వెళ్ళిపోతాను అని చరచరా మేడమీదికి వెళ్లాడు

రావు పరుపు మీద పడుకుని ఏదో చదువుతున్నట్లు నటిస్తున్నాడు

ఒరే రావ్! అన్నాడు మదు



రావు ఒక్కమారు మదు వేపు చూశాడు మళ్ళీ పుస్తకం వేపు దృష్టి మళ్ళించాడు మదుకి ఆవేశం ఆగడంలేదు మళ్ళీ అన్నాడు

బ్రదర్ బాల్యం నుంచి స్నేహితులమయినా అమ్మ నన్ను అర్థం చేసుకున్నట్టుగా నీవు నన్ను అర్థం చేసుకోలేకపోయావు అమ్మ అంతా చెప్పేసింది ఆమెకు నా మీద వున్న వాత్సల్యం అలాంటిది ఈ యింట్లో నేను అంత చనువుగా వుండటం నీ అనుమానానికి హేతువయిందని గ్రహిస్తున్నాను నీ సంకుచిత హృదయం నన్ను ఎంతగా అర్థం చేసుకోలేక పోయిందో వొదిన్ని కూడా అంతగానే అర్థం చేసుకోలేకపోయింది మనుష్యుల్ని తిన్నగా అర్థం చేసుకోవడం నేర్చుకో నేను మీ యింటికి రావడం యిదే ఆఖరుసారి వెళుతున్నాను

అని మెట్లు దిగుతున్నాడు మదు మదూ అన్నాడు రావు

మదు వెనక్కి కూడా తిరిగి చూడకుండా వెళ్ళిపోతున్నాడు మదూ అని పిలిచింది అమ్మ

మదు ఆమె వేపు ఒకమారు చూసి బయటికి వెళ్ళిపోయాడు

అమ్మ ఆవేదనతో అశ్రుకణాలు రాల్చింది

* * * * *

శశి ఇంత తొందరగా వొంటరిగా రైల్లో రావడం శశి నాన్నగారికి అర్థం కాలేదు అయినా టిలిగ్రాం రాగానే

## లోకం పోకడ

ఆ బండికి స్టేషన్‌కు వెళ్ళి శశిని దింపుకుని ఇంటికి తీసుకువొచ్చారు శశి అమ్మకు చెల్లాయిలకు కూడా ఆశ్చర్యం కళ్ళల్లోనే కనిపిస్తున్నా శశి నిండు కుండగా పైకి ఏమీ తొణకలేదు

అందర్ని చూద్దామనుకున్నాను వారికి సెలవులేదు

దగ్గిరే కదా అని పగలే కదా అని వొకమారు ధైర్యంగా వస్తే యిక ఎప్పుడు వచ్చినా ఇబ్బంది వుండదని వొచ్చేశాను అని సర్దేసింది శశి శశి వొచ్చిందనగానే ఇరుగు పొరుగువాళ్ళు కూడా వొచ్చి వో మారు పలకరించి పోయినా కనుబొమలు పైకి నెట్టి మాట్లాడారు వొంటరిగా రావడమెందుకో! అని వారి దృష్టిలో ద్యోతకమవుతూనే వుంది

శశి వచ్చినప్పటి నుంచి ఇంట్లో అందరికి సంతోషంగానే కాలం గడిచిపోతోంది కాని వారి దగ్గర నుంచి వొక వుత్తరం కూడా రాలేదు నాన్నగారితో చెప్పాలంటే యేమని చెప్పడం? శశి సందిగ్ధంలో పడిపోయింది ఇంతలో గేటు దగ్గర ఆడుకుంటూన్న చిన్న చెల్లాయి అక్కకి ఉత్తరం అక్కకి ఉత్తరం! అంటూ వో కవరు పట్టుకు పరుగెత్తుకు వచ్చి అది అక్క మీద విసిరేసి పారిపోయింది బెడ్‌రూంలోకపోయి కవరు చించి వుత్తరం పైకి తీసింది గుండెలు కొట్టుకుంటున్నాయి చదువుతూన్నకొద్దీ ఆశ్చర్యం వేసింది!

శశీ! నెల్లాళ్ళు దాటినా నీ దగ్గర నుంచి ఉత్తరమేమి రాలేదు ఈ ఎడబాటుతో పిచ్చెత్తినట్టుగా వుంది అందువల్ల నేనే రాస్తున్నాను కూలేగా కూర్చుని ఆలోచించుకున్న తర్వాత నాదే పొరపాటు అని గ్రహించాను నీ సహనాన్ని అబినందిస్తున్నాను ఇలాంటి శశిని వొదిలి వుండలేకపోతున్నాను ఈ ఉత్తరం అందగానే అర్జంటుగా ఏ రైలు వుంటే ఆ రైలుకు ఇక్కడికి చేరాలి నువ్వు నేనూ మదూ స్టేషనుకు వొస్తున్నాం వొదిన చెప్పకుండా వెళ్ళిపోయిందని మదుగాడు చాలా అల్లరి చెస్తున్నాడు ఇవీ సంతులు"

శశికి అప్రయత్నంగానే రెండు కన్నీటి చుక్కలు రాలాయి


ఇంతలో ఏమిటే వుత్తరం వొచ్చిందటా ఎక్కణ్ణుంచి అంటూ శశి అమ్మ వొచ్చింది

వారి దగ్గర్నుంచే అంతా కులాసాగానే వున్నారుట రేపు పొద్దున బండికే నే వెళుతున్నాను అంది శశి

రేపు పొద్దునే!

రేపు పొద్దునే


స్వాతి




మరియు

మీరు

ఒక మన్నికైన సహచర్యం

అరవింద్ ఇండస్ట్రీస్

విజయవాడ-520002

KONARK ADTS/AI/3/85

కలువబాల

జనవరి 16-31 సంచిక




ముఖచిత్రం
నగల మీద మోజెందుకు
చంద్రిక, శ్యామలగౌరి

★ కలువబాల(నవలిక)
(కథలు) :
రచయిత్రి ఐలవ్‌యూ!
ఇదా ఉద్యోగం?
పెళ్ళి అంటే
(సీరియల్స్) ·
అపోహ
స్వర్గం చేజారిందా?
వ్యాసాలు:
● గాంధీజీ దృష్టిలో స్త్రీ
● నగలమీద మోజెందుకు
● డిస్కో వైరుతో గుమ్మాలకు అందాలు
● ఫ్లోరోసిస్ నివారణలో చింతపండు